JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । మంగళవారం 21-04-2026
Medchal - Malkajgiri । Tuesday 21-04-2026
Follow: jayabherinews
సంపుటి : 02 । సంచిక : 324
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 324 । Pages : 8 । ₹: 5



6 లో



2 లో

# మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన సీఎం

- డ్రోన్ బేస్డ్ GPR టెస్ట్‌కు సంబంధించి అధికారులు ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రతినిధి బృందానికి అధికారులు
- ఈ పరీక్షల ద్వారా 20 నుంచి 30 మీటర్ల లోతు వరకు పియర్స్ వద్ద నేల స్వభావానికి సంబంధించి ఫలితాలు

**జయభేరి, భూపాలపల్లి :**

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును పునరుద్ధరించాలని సంకల్పించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుంగిపోయిన మేడిగడ్డ బ్యారేజీ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. మంత్రులు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో కలిసి మేడిగడ్డ బ్యారేజీ సైట్‌ను చేరుకున్న ముఖ్యమంత్రి పునరుద్ధరణ చేపట్టడానికి సంబంధించి జరుగుతున్న జియోఫిజికల్, జియోటెక్నికల్ పరీక్షలను పరిశీలించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో పాటు ఇతర సంస్థల సూచనల ప్రకారం మేడిగడ్డను పునరుద్ధరించడానికి చేపట్టాల్సిన పనులపై జరుగుతున్న పరీక్షలను ఒక్కొక్కటిగా పరిశీలించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్

### బీఆర్ఎస్ ఘోరిపై కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం

‘2023 ఎన్నికల్లో ఓడించా. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో జీరోను చేశాం. పంచాయతీ ఎన్నికల్లో ఓడించాం.మున్సిపల్ ఎన్నికల్లో పాతరేశాం.జూబ్లీ హిల్స్, కంటోన్మెంట్ ఎన్నికల్లో ఘోరి కట్టాం’ సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. రాబోయే అసెంబ్లీ ఎన్నిల్లో బీఆర్ఎస్ పార్టీకి ఘోరి కట్టి ఆ ఘోరీపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడిస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి, నాటి పీసీసీ చీఫ్ డీ శ్రీనివాస్ నేతృత్వంలో కాంగ్రెస్ ఎలా అయితే అధికారంలోకి వచ్చిందో రాబోయే రోజుల్లో తాను, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం అని చెప్పుకొచ్చారు. 2034 ఎన్నికల వరకు కాంగ్రెస్ అధికారంలో ఉండం ఖాయమని... ఇక బీఆర్ఎస్ సర్దుకోవాల్సిందే అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# కాంగ్రెస్ నేతృత్వంలోని డీఎంకే మహిళలకు ద్రోహం

- మహిళా బిల్లు, డీ-లిమిటేషన్ బిల్లులను వ్యతిరేకించిన డీఎంకే, కాంగ్రెస్ సహా ఇండి కూటమిపై సీఎం చంద్రబాబు మండిపాటు
- 50 శాతం సీట్లు పెరుగుతాయని స్పష్టంగా చెబుతుంటే ఇబ్బంది ఏమిటి..?
- రిజర్వేషన్ల కోసం ఎదురు చూస్తున్న మహిళల్ని డీఎంకే వంటి పార్టీలు నిరాశ



2 లో

# పాపాల భైరవుడు మళ్లీ ఎందుకు రావాలి?

- బీఆర్ఎస్ ఘోరిపై కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం
- కేసీఆర్ ప్రతిపక్ష హోదా ఊడగొట్టకపోతే నా పేరు మార్చుకుంటా... ఖబర్ధార్: సీఎం రేవంత్ రెడ్డి సవాల్
- రైతు భరోసా నిధులు విడుదల

**జయభేరి, జయశంకర్ భూపాలపల్లి :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన పోవాలి... పాపాల భైరవుడు రావాలి అని ఒక పెద్దమనిషి అంటున్నారని ఫామ్‌హౌస్‌లో పడుకునే పాపాల భైరవుడు మళ్లీ ఎందుకు రావాలి? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. 40 ఏళ్లపాటు కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డి కుటుంబానికి పదవులు కట్టబెట్టింది అని అయితే ఏడాదిపాటు పదవి లేకపోతే జీవన్ రెడ్డి కార్యకర్తల గుండెల మీద తన్ని శత్రువు పంచన చేరారు అని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ప్రతిపక్ష హోదా ఊడగొడతానని ఊడగొట్టకపోతే తన పేరు మార్చుకుంటా అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ఇదే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సవాల్ అని చెప్పుకొచ్చారు. 2029లో నువ్వో నేనో తేల్చుకుందాం అని ఛాలెంజ్ విసిరారు.



3 లో

### బీఆర్ఎస్ ఘోరిపై కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం

‘2023 ఎన్నికల్లో ఓడించా. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో జీరోను చేశాం. పంచాయతీ ఎన్నికల్లో ఓడించాం.మున్సిపల్ ఎన్నికల్లో పాతరేశాం.జూబ్లీహిల్స్, కంటోన్మెంట్ ఎన్నికల్లో ఘోరి కట్టాం’ సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. రాబోయే అసెంబ్లీ ఎన్నిల్లో బీఆర్ఎస్ పార్టీకి ఘోరి కట్టి ఆ ఘోరీపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడిస్తాం అని ధీమా వ్యక్తం చేశారు.

# జగిత్యాల గడ్డపై.. సింహ గర్జన!

*ఆయన జనంలోకి వచ్చినా వార్తే.. ఇంట్లో కూర్చున్నా వార్తే.. మాట్లాడినా సంచలనమే.. మౌనంగా ఉన్నా సంచలనమే.. అధికారం కోల్పోయాక .. అప్పుడప్పుడూ తప్ప పెద్దగా బయట కనిపించని కేసీఆర్ గురించి.. రెండున్నరేళ్లుగా ఇదే టాక్ నడుస్తోంది. అప్పుడెప్పుడో BRS రజతోత్సవ సభలో దర్శనమిచ్చిన కేసీఆర్... అడపాదడపా అగుపించినా ప్రజాక్షేత్రంలోకి మాత్రం పూర్తిస్థాయిలో రాలేదు.. జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభతో ఆయన మరోసారి... జనంలోకి వస్తుండటం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాలని షేక్ చేస్తోంది. అందులోనూ... కాంగ్రెస్‌తో 40ఏళ్ల జర్నీకి ఫుల్‌స్టాప్ పెట్టేసి.. మాజీ మంత్రి జీవన్‌రెడ్డి BRSలో చేరుతున్న సందర్భంలో ఏర్పాటు చేస్తున్న భారీ చేరిక సభ ఇది. ఒకరకంగా చెప్పాలంటే.. ఉత్తర తెలంగాణలో కారు పార్టీకి ఊపు తీసుకొచ్చే మీటింగ్‌గా గులాబీ శ్రేణులు చెప్పకొంటున్నాయి. అందుకే తమ బాస్ మాస్‌ఎంట్రీ ఎలా ఉంటుంది? ఏం మాట్లాడుతారు? ప్రజలకు ఏం సందేశం ఇవ్వబోతున్నారనే ఆసక్తితో ఉంది బీఆర్ఎస్ క్యాడర్..*



...మిగతాది 2 లో

- నా మొదటి సంతకం హైడ్రాను పీకేసే ఫైల్ పైనే: జగిత్యాల సభలో కేసీఆర్
- బీఆర్ఎస్‌లో చేరిన మాజీమంత్రి జీవన్ రెడ్డి

**జయభేరి, జగిత్యాల :**

కరీంనగర్‌తో కేసీఆర్‌కు ఉద్యమపరంగా, పొలిటికల్‌గా విడదీయలేని ఒక పొలిటికల్ ఎమోషనల్ బాండ్ ఉంది. సింహగర్జనతో మలిదశ ఉద్యమానికి ఇక్కణ్నుంచే సమరశంఖం పూరించిన కేసీఆర్... స్వరాష్ట్ర పోరాటాన్ని దూకుడుగా ముందుకు నడిపారు. 2004లో కరీంనగర్ నుంచి తొలిసారి ఎంపీగా గెలిచిన కేసీఆర్... ఐదేళ్ల టర్మ్‌లో రెండు ఉప ఎన్నికలు ఎదుర్కొని ఉద్యమానికి ఊపు తీసుకొచ్చారు. అయితే, నాడు KCRతో ప్రత్యర్థిగా తలపడిన జీవన్‌రెడ్డి... నేడు బీఆర్ఎస్‌లో చేరుతుండటమే పొలిటికల్ ఆసక్తిరేపుతున్న అంశం.. మరోసారి KCR ఇలాఖాలోని జగిత్యాల నుంచే కేసీఆర్ జైత్రయాత్ర మొదలవుతుందంటోంది BRS. ఉత్తర తెలంగాణలో కారు స్పీడును టాప్‌గేర్‌లో తీసుకెళ్తుందని చెప్పుకుంటోంది. రాష్ట్ర రాజకీయాల్లోనూ ఈ మీటింగ్ భారీ మార్పులు తీసుకొస్తుందనే చర్చ మొదలెట్టింది. అయితే, ఈ మీటింగ్ ద్వారా పార్టీకి, ప్రజలకు కేసీఆర్ ఇచ్చే సందేశం ఏంటి? డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లపై గులాబీ బాస్ స్పందిస్తారా? అన్నదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇన్నాళ్లూ కాళేశ్వరంపై ఆరోపణలు గుప్పించిన కాంగ్రెస్ సర్కార్.. ఇప్పుడు కరెక్టుగా ఇదే సమయంలో మేడిగడ్డ రిపేరుకు పూనుకోవడం... పొలిటికల్‌గా చర్చనీయాంశమైంది. జగిత్యాల సభలో కేసీఆర్ ఈ విషయమై స్పందిస్తారా? అన్నది కూడా కీలకంగా మారింది.

**వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే...**

**నా మొదటి సంతకం హైడ్రాను పీకేసే ఫైల్ పైనే: జగిత్యాల సభలో కేసీఆర్**

‘‘కేసీఆర్ చావాలని కొందరు శాపనార్థాలు పెడుతున్నారు. కానీ, మీరు వెయ్యి జన్మలెత్తినా నేను చావను. పిల్లి శాపాలకు నేను చస్తానా? నా చివరి శ్వాస ఉన్నంత వరకు ఈ నేల కోసమే పనిచేస్తాను’’ అంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో జీవన్ రెడ్డికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆ తర్వాత మాట్లాడిన కేసీఆర్ కాంగ్రెస్‌పై విమర్శలతో పాటు తెలంగాణ ఉద్యమ స్మృతులను గుర్తు చేసుకున్నారు. ‘‘జీవన్‌రెడ్డితో నాకు 45 ఏళ్ల స్నేహం ఉంది. ఆయన కేవలం జగిత్యాల కోసం కాదు, రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్టీలోకి వచ్చారు.




# బీఆర్ఎస్‌లో చేరిన మాజీమంత్రి

- సాదరంగా ఆహ్వానించిన గులాబీ బాస్ కేసీఆర్
- మీతో కలిసి పనిచేయమని దేవుడే పంపించాడు: జీవన్ రెడ్డి

**జయభేరి, జగిత్యాల :**

మాజీమంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువాకప్పుకున్నారు. జగిత్యాల సభలో జీవన్ రెడ్డి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి వెన్నుముకగా, జగిత్యాల నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడిగా పేరున్న సీనియర్ రాజకీయ నేత టీ.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో అపార అనుభవం ఉన్న జీవన్ రెడ్డి చేరికతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. జీవన్ రెడ్డి వంటి నేత రావడంతో ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్‌కు భారీ బలం చేకూరినట్లయింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నేతలు, భారీ

...మిగతాది 3 లో



2 లో

# గచ్చిబౌలిలో అగ్నిప్రమాదం

- సెల్లార్‌లో షార్ట్ సర్క్యూట్‌తో 15 బైకులు దగ్ధం
- సెల్లార్‌లో షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు
- పై అంతస్తుల వారిని రక్షించిన ఫైర్ సిబ్బంది
- 15 బైకులు దగ్ధం, తప్పిన ప్రాణాపాయం
- మంటలను అదుపుచేసిన ఫైర్ సిబ్బంది

▶▶ మొదటిపేజీ తరువాయి

## సింహ గర్జన!

ఆయనను బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నాను. వచ్చే ఎన్నికల్లో గెలిచాక, ఆయనకు రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగిస్తాను. ఇది నా మాట.. కేసీఆర్ మాట ఇస్తే తప్పదు. జగిత్యాలను కార్యకర్తలు చూసుకోవాలని, తెలంగాణను నేను, జీవన్‌రెడ్డి చూసుకుంటాం'' అని కేసీఆర్ అన్నారు.

**రైతుబంధుకు రాంరాం..**

కాంగ్రెస్ పాలనపై కేసీఆర్ నిప్పులు చెరిగారు. ''కాంగ్రెస్ వస్తే రైతుబంధుకు రాంరాం, దళితబంధుకు జై భీమ్ అంటారని ముందే చెప్పాను. ఇప్పుడు అదే జరుగుతోంది. ఒక్కసారి వేయాల్సిన రైతుబంధును విడతలవారీగా వేస్తూ రైతులను ఇబ్బంది పెడుతున్నారు. బీఆర్ఎస్ సభ వల్లే ఇవాళ రెండో విడత రైతు బంధు నిధులు విడుదల చేశారు. మూడో విడత వేయాలంటే మళ్లీ సభ పెట్టాలా'' అంటూ ఎద్దేవా చేశారు. యూరియా కోసం రైతులు పడిగాపులు పడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మి ప్రజలు మోసపోయారన్న బీఆర్ఎస్ చీఫ్.. మరోసారి ఆ తప్పు చేయొద్దు అని సూచించారు. వందకు వంద శాతం మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని, అభివృద్ధిని కొనసాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**హైడ్రాను ఎత్తేస్తాం..**

హైడ్రాపై కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదల ఇళ్లను కూల్చడానికే హైడ్రా తెచ్చారని ఆరోపించారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తేస్తామన్న ఆయన.. మొదటి సంతకం ఆ ఫైల్‌పైనే పెడతానని స్పష్టం చేశారు. మూసీ నది బాగుచేయాలంటే పదివేల ఇళ్లు కూల్చాలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్ల అన్ని వర్గాల జీవితాలు ఆగమయ్యాయన్నారు. కాంగ్రెస్ పోవాలి.. బీఆర్ఎస్ రావాలి అంటూ పిలుపునిచ్చారు.

**బీఆర్ఎస్‌లో చేరిన మాజీమంత్రి జీవన్ రెడ్డి**

మాజీమంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువాకప్పుకున్నారు. జగిత్యాల సభలో జీవన్ రెడ్డి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి వెన్నుముకగా, జగిత్యాల నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడిగా పేరున్న సీనియర్ రాజకీయ నేత టీ.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో అపార అనుభవం ఉన్న జీవన్ రెడ్డి చేరికతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. జీవన్ రెడ్డి వంటి నేత రావడంతో ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్‌కు భారీ బలం చేకూరినట్లయింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నేతలు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన సీఎం

బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్ తో పాటు నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.

బ్యారేజీ కుంగిన ప్రాంతంలో పరిస్థితులను నీటి పారుదల శాఖ అధికారులు సమగ్రంగా వివరించారు. పునరుద్ధరణకు నిర్వహిస్తున్న వివిధ పరీక్షల విధానాలను తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అంశాలపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మేడిగడ్డ బ్యారేజీ వద్ద పియర్స్ 20, 21, 22 వద్ద బోర్ రిగ్స్ ద్వారా జాటెక్నికల్, జాఫీసికాల్, జీపీఆర్, శాంపిల్స్ సేకరణ పనులను పరిశీలించారు. పునరుద్ధరణ పనులు చేపడుతున్న నేపథ్యంలో 520 బోర్ రిగ్స్ ద్వారా శాంపిల్స్ సేకరించి సెంట్రల్ వాటర్ అండ్ రీసెర్చ్ స్టేషన్ (CWPRS) కు పంపనున్నారు. అక్కడ ల్యాబ్‌లో పరీక్షల అనంతరం దెబ్బతిన్న బ్యారేజీకి సంబంధించి పూర్తి అవగాహన రానుంది.

డ్రోన్ బేస్డ్ GPR టెస్ట్‌కు సంబంధించి అధికారులు ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రతినిధి బృందానికి అధికారులు వివరించారు. ఈ పరీక్షల ద్వారా 20 నుంచి 30 మీటర్ల లోతు వరకు పియర్స్ వద్ద నేల స్వభావానికి సంబంధించి ఫలితాలను తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు. బ్యారేజీ వద్ద సీలెంట్ పైల్స్‌కు సంబంధించి సమాంతర క్రాస్‌హోల్ సీస్మిక్ టెస్ట్ వివరాలను తెలిపారు. ప్రాజెక్టు పునరుద్ధరణకు సంబంధించి బ్యారేజీ వద్ద సాగుతున్న వివిధ పరీక్షలను పరిశీలించిన అనంతరం మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించి పలు సూచనలు చేశారు. కాళేశ్వరం లిఫ్టుఇరిగేషన్ ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ లోపాలను సరిచేసి పునరుద్ధరించడంలో ఎలా ముందుకెళ్లాలో ఒక స్పష్టత వచ్చిందని, పునరుద్ధరణలో భాగస్వామ్యమయ్యే సంస్థలు, అధికారులు, నిపుణులు సమస్యను అర్థం చేసుకుంటే సగం పరిష్కారం లభించినట్టేనని చెప్పారు. ప్రస్తుతం కొనసాగుతున్న పరీక్షల ద్వారా సమస్యను పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాత అధికారులు పనులు మొదలు పెట్టాలని చెప్పారు.

సేకరించిన శాంపిల్స్ ద్వారా వచ్చే ఫలితాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని సూచించారు. NDSA మార్గదర్శకాలకు అనుగుణంగానే ముందుకు వెళ్లాలని, ప్రతి విషయంలో వారి అనుమతి తీసుకుని ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ అధికారులతో పాటు వివిధ కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీల ప్రతినిధులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలిలో అగ్నిప్రమాదం

- సెల్లార్‌లో షార్ట్ సర్క్యూట్‌తో 15 బైకులు దగ్ధం
- సెల్లార్‌లో షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు
- పై అంతస్తుల వారిని రక్షించిన ఫైర్ సిబ్బంది
- 15 బైకులు దగ్ధం, తప్పిన ప్రాణాపాయం
- మంటలను అదుపుచేసిన ఫైర్ సిబ్బంది

**జయభేరి, హైదరాబాద్:**

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న టిఎన్జీవో కాలనీలో సోమవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఒక అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించినప్పటికీ, ప్రాణనష్టం తప్పింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, అపార్ట్‌మెంట్ సెల్లార్ లోని ఎలక్ట్రికల్ ప్యానెల్ బోర్డులో షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు మొదలయ్యాయి. సెల్లార్‌లో పార్క్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాలకు ఈ మంటలు వేగంగా అంటుకున్నాయి.

నిమిషాల వ్యవధిలోనే అపార్ట్మెంట్ అంతా దట్టమైన నల్లటి పొగ కమ్మేసింది. పొగ కారణంగా పై అంతస్తుల్లో ఉన్న నివాసితులు ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఈ అగ్నిప్రమాద ఘటనలో సెల్లార్ లో పార్క్ చేసిన సుమారు 15 ద్విచక్ర వాహనాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. పొగ పీల్చడం వల్ల అపార్ట్మెంట్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు సమాచారం. సమాచారం అందిన వెంటనే గచ్చిబౌలి ఫైర్ స్టేషన్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. అపార్ట్మెంట్ లోపల చిక్కుకున్న వారిని అగ్నిమాపక సిబ్బంది రక్షించారు. నిచ్చెనల సాయంతో పై అంతస్తుల నుంచి బాధితులను సురక్షితంగా కిందకు దించారు. అగ్నిమాపక యంత్రాలతో నీటిని చల్లి మంటలు ఇతర ఇళ్లకు వ్యాపించకుండా అదుపు చేశారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అటు అపార్ట్‌మెంట్ వాసులు, ఇటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం పోలీసులు ఆస్తి నష్టంపై అంచనా వేస్తున్నారు.

# ఎన్డీయే నెక్స్ట్ ఏంటీ..?

**"పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలలో ప్రభుత్వం ప్రతిపాదించిన మూడు బిల్లులు వీగిపోతాయని ఆరవ తరగతి చదివే విద్యార్థి కూడా చెప్పగలడు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే హాజరయిన సభ్యులలో తప్పనిసరిగా మూడింట రెండువంతుల బలం ఉంటే తప్ప సాధ్యం కాదన్న విషయం నరేంద్ర మోడీకి, ఆయన ప్రభుత్వంలోని పెద్దలందరికీ బాగా తెలుసు. అయినా సరే, కేంద్ర ప్రభుత్వం ఈ మూడు బిల్లులను ప్రతిపాదించేందుకు ఈ సమయాన్ని ఎందుకు ఎంచుకున్నట్టు? ఇందులో ఒకటి చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు.**

రెండవది నియోజక వర్గాల పునర్విభజనకు సంబంధించినది. మూడవది కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణకు సంబంధించిన బిల్లు. నిజానికి మామూలు పరిస్థితుల్లో ప్రతిపక్షాలు కూడా వీటిని వ్యతిరేకించవలసిన అవసరం లేదు. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ బిల్లు. ఈ బిల్లు నిజానికి 2023లోనే ఏకగ్రీవంగా పార్లమెంట్ ఆమోదం పొంది ఉన్నది. దానిని ప్రస్తుతం డీలిమిటేషన్‌తో లింక్ చేస్తూ తీసుకురావడాన్ని ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు యోగేంద్ర యాదవ్ భాషలో చెప్పాలంటే ప్రతిపక్షాలను వాటికి ఆమోదం కానీ అంశంలో ఒప్పించేందుకు ఒక చీరను చుట్టి తీసుకొచ్చారు. పోలిక అభ్యంతరకరంగా ఉండవచ్చు కానీ ఆయన ఉద్దేశం డీలిమిటేషన్ బిల్లును మహిళా రిజర్వేషన్ బిల్లు ముసుగులో తీసుకువచ్చారు అని. ఒకవైపు ఐదు రాష్ట్రాలలో శాసనసభ ఎన్నికలు జరుగుతుండగా, ముఖ్యమైన రెండు రాష్ట్రాలలో (పశ్చిమ బెంగాల్, తమిళనాడు) పోలింగ్ ఇంకా జరగాల్సి ఉండగా ఇంత హడావుడిపడి బిల్లులు ఎందుకు ప్రవేశపెట్టాలనుకున్నట్టు? 2029 ఎన్నికలలో మహిళాబిల్లుకు విపక్షాలు అడ్డుకొట్టాయన్న నినాదం తీసుకుని జనంలోకి వెళ్ళే ఆలోచన బిజెపి చేస్తున్నదని. అదే నిజమని ఒకటికి రెండుసార్లు శుక్రవారం సభలోపలా వెలుపలా జరిగిన సంఘటనలు స్పష్టం చేశాయి. సభలో రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయిన వెంటనే భారతీయ జనతా పార్టీ, దాని మిత్రపక్షాల మహిళాసభ్యులంతా ముందే తయారు చేయించి పెట్టుకున్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేయడం ఒక ఉదాహరణ. అంతేకాదు, అంతకు ముందురోజు రాత్రి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా దేశంలోని మహిళలంతా తమవైపు చూస్తున్నారనీ, విపక్షాలు మద్దతు ఇవ్వకపోయినా, బిల్లు వీగిపోయినా తనకే లాభం అని చేసిన హెచ్చరికలాంటి వ్యాఖ్యలు అయినా, చివరగా చర్చకు సమాధానమిస్తూ హోంమంత్రి అమిత్ షా మాట్లాడిన మాటలు అయినా కచ్చితంగా ఈ సవరణ బిల్లు వీగిపోనున్నదని వారికి ముందే తెలుసునన్న విషయం స్పష్టం చేశాయి.

అంతేకాదు, ఇదంతా మోడీ ప్రభుత్వం ఒక రాజకీయ ఎత్తుగడగా చేసిందని అర్థమైంది. ఈ బిల్లును వ్యతిరేకించడానికి మొత్తం ప్రతిపక్షం ఒక్కటైందన్న విషయం కూడా రాహుల్ గాంధీతో సహా ప్రతిపక్ష సభ్యులందరి మాటల్లో స్పష్టంగా అర్థం అయింది. ప్రజాస్వామ్యంలో ఒక్కోసారి ప్రతిపక్షానిది పైచేయి కావడం పెద్ద విశేషమేమీ కాదు. ప్రజాస్వామ్యానికి ఉండే గొప్పతనమే అదని మర్చిపోకూడదు. గెలుపు ఓటముల మాట అలా ఉంచితే ఎన్‌డిఎ ఎందుకు ఇలా చేసింది? ప్రతిపక్షాలు ఎందుకు దీనిని వ్యతిరేకించాయి? లోకసభలో ఓటింగ్ పూర్తయి మహిళా బిల్లు వీగిపోయిందన్న వార్త వెలువడిన క్షణాల్లోనే ఫెమినిస్టుల దగ్గరినుండి సామాన్యుల దాకా చాలామంది 'అయిపోయింది, మహిళలకు మళ్లీ మొండిచెయ్యి చూపించారు' అని సామాజిక మాధ్యమాల్లో విరుచుకుపడ్డారు. ఎన్‌డిఎ ఆశించింది అదే. ఇండియా కూటమితోబాటు మిగిలిన పక్షాలన్నీ దీని మీద మహిళా లోకానికి సంజాయిషీ లేదా వివరణ ఇచ్చుకుంటూ దేశమంతా తిరగాలన్నది ఎన్‌డిఎ పథకం. మహిళా సంఘాలు, ఫెమినిస్టులు మరోసారి నిరాశ చెందడానికి కారణం ఉంది.30



ఏళ్ళుగా వాళ్ళు ఎంత ప్రయత్నించినా మహిళా రిజర్వేషన్ల వ్యవహారం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నది. సభలో బిల్లు వీగిపోగానే అధికారపక్ష మహిళాసభ్యుల నిరసనతో మొదలై ఎన్‌డిఎ ఇచ్చిన పిలుపుమేరకు శనివారంనాడు దేశమంతటా 'ప్రతిపక్షాలు మహిళా వ్యతిరేకులు' అంటూ ఎన్‌డిఎ పక్షాలు నిరసన మొదలుపెట్టాయి. 'చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యం పెంచేందుకు మేం ప్రయత్నిస్తుంటే ప్రతిపక్షాలు వాళ్ళని సభలోకి రాకుండా అడ్డుకుంటున్నాయి' అన్న ప్రచారం పెద్దయెత్తున ఎన్‌డిఎ పక్షాలు మొదలుపెట్టాయి. మీడియాలో అత్యధికులు దీనికి వంతపాడటంలో ఆశ్చర్యమేమీలేదు. కొన్ని తెలుగు పత్రికలు 'నెగ్గని మహిళా కోటా, ఆమెకు మళ్లీ నిరాశే, నారి సారీ' వంటి శీర్షికలు పెట్టి మహిళా రిజర్వేషన్ బిల్లుకు ప్రతిపక్షాలు అడ్డం కొట్టాయన్న అర్థం వచ్చే విధంగా రాసాయి.

ఇది విషయాన్ని సరిగా అర్థం చేసుకోకపోవడం అయినా కావచ్చు లేదా ఎన్‌డిఎ ఎజెండాను ముందుకు తీసుకుపోయే క్రమంలో ఉద్దేశపూర్వకంగానే ఇటువంటి శీర్షికలు పెట్టి ఉండవచ్చు. ప్రముఖ విప్లవకవి శివసాగర్ కవిత ఒకటి గుర్తొస్తున్నది. 'ఆకాశంలో సగం నువ్వు, అనంతకోటి నక్షత్రాల్లో సగం నువ్వు, సగం నేను' అంటాడాయన స్త్రీని ఉద్దేశించి. ఆకాశంలో సగం అయితే అయింది గాని స్త్రీ మన చట్టసభల్లో మాత్రం సగం కాదు. గణాంకాలు పరిశీలించినట్లయితే 18వ లోకసభలో మహిళల ప్రాతినిధ్యం 13.6% అంటే 74 మందే మహిళ ఎంపీలు. పార్లమెంటులో అది 15 శాతానికి మించడం లేదు. 147 కోట్ల జనాభా గలిగిన భారతదేశంలో 48% మహిళలు ఉన్నట్టు తాజా గణాంకాలు చెబుతున్నాయి. అదే నిష్పత్తిలో చట్టసభలలో వారికి ప్రాతినిధ్యం లేదు. 2023లో పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించిన 33 శాతం రిజర్వేషన్లు కాకుండా జనాభా ప్రాతిపదికన వారికి 48 శాతం రిజర్వేషన్ కల్పించి, అది వెంటనే 2029లో జరగబోయే లోకసభ, దానికి ముందు వెనక జరిగే శాసనసభల ఎన్నికల్లో అమల్లోకి తీసుకురావాల్సిన బాధ్యత అన్ని రాజకీయపక్షాలది. ఒబిసిలు, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీల ప్రాతినిధ్యం విషయంలో ప్రతిపక్షాలు తెస్తున్న ప్రతిపాదనల్ని పట్టింపులకు పోకుండా చర్చించి ఆమోదిస్తేనే ప్రభుత్వపక్షం ఈ అంశంలో నిజాయితీగా వ్యవహరిస్తోందని అనుకోవచ్చు. మహిళా రిజర్వేషన్ల శాతం ఒకసారి నిర్ణయిస్తే నియోజకవర్గాల సంఖ్య పెంచినప్పుడల్లా అదే శాతం వారికి వర్తింపజేయవచ్చు. దీనికి ఇబ్బంది ఏమీ ఉండదు. ఇక డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాలు కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు వెలిబుచ్చిన అభిప్రాయాలను సీరియస్‌గా పరిగణనలోకి తీసుకొని దక్షిణాదిపట్ల కేంద్రం వివక్ష చూపుతున్నదన్న అభిప్రాయం ప్రజల్లో పెరగకుండా చూడాలి. ఆంధ్రప్రదేశ్‌లో అధికార, విపక్షాలు రెండూ కేంద్రప్రభుత్వం తెచ్చిన సవరణకు మద్దతుగా నిలిచి మిగిలిన దక్షిణాది రాష్ట్రాల నుండి వేరుపడి విమర్శకు తావిచ్చాయి. మరిన్ని కనుగొనండి లైఫ్ స్టైల్ వార్తాపత్రిక ఇపేపర్ సబ్‌స్క్రిప్షన్ తాజా వార్తలు 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది కాబట్టి ఇక లోకసభ స్థానాలు 2026 సెన్సస్ (జనాభా లెక్కల) ప్రకారం జరుగుతాయి. అటువంటప్పుడు ఆంధ్రప్రదేశ్ 5, తెలంగాణ 3, తమిళనాడు 10, కర్ణాటక 2, కేరళ 7, ఒడిశా 4, పశ్చిమ బెంగాల్ 4 సీట్లు ప్రస్తుతం ఉన్నసంఖ్య కంటే తగ్గుతాయని, ఉత్తరప్రదేశ్‌కు, బీహార్‌కు 10, మధ్యప్రదేశ్‌కు 5, రాజస్థాన్‌కు 7 స్థానాలు పెరుగుతాయని బిల్లు వీగిపోయి 24 గంటలైనా గడవకముందే ఎన్‌డిఎ అభిమానులు ప్రచారం మొదలుపెట్టారు. దీనివల్ల బిజెపికే లాభం జరుగుతుందని చంకలు గుద్దుకుంటున్నారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం అన్నిపక్షాలను సమావేశపరిచి, వారితో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన విధంగా నియోజకవర్గాల సంఖ్యను పెంచడం కానీ, వాటి పునర్విభజన జరపడం కానీ చేయకపోతే ముందుముందు దేశ సమగ్రతకు నష్టం జరుగుతుందన్న విషయం బాధ్యతగల రాజకీయ పక్షాలన్నీ గుర్తించాలి.



## కాంగ్రెస్ నేతృత్వంలోని డీఎంకే మహిళలకు ద్రోహం

**జయభేరి, కోయంబత్తూరు :**

ఎన్నికల ప్రచారంలో కోయంబత్తూరులో ఏపీ సీఎం చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లులను వ్యతిరేకించిన డీఎంకే, కాంగ్రెస్ సహా ఇండి కూటమిపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేసారు. బిల్లులను వ్యతిరేకించడం ద్వారా డీఎంకే సహా ఇండీ కూటమి పార్టీలు మహిళలనే ఓడించాయని ముఖ్యమంత్రి అన్నారు. మంచి ఉద్దేశ్యంతో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం బిల్లులను తెస్తే... రాజకీయాల కోసం కాంగ్రెస్, డీఎంకే వాటిని వీగిపోయేలా చేశాయంటూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ల బిల్లును అడ్డుకోవటం ద్వారా కాంగ్రెస్ నేతృత్వంలోని డీఎంకే మహిళలకు ద్రోహం చేసింది. గతంలో ప్రోగ్రెసివ్ రాష్ట్రంగా ఉన్న తమిళనాడు ఇప్పుడు ఆర్థికంగా వెనుకపడింది. తమిళనాడులో చాలా కుంభకోణాలు చోటు చేసుకున్నాయి. మహిళా రిజర్వేషన్ బిల్లును ఎందుకు వ్యతిరేకించిందో డీఎంకే సమాధానం చెప్పాలి. దక్షిణాది రాష్ట్రాలకు రావాల్సిన వాటాను రాకుండా డీఎంకే అడ్డుకుంది. 50 శాతం సీట్లు పెరుగుతాయని స్పష్టంగా చెబుతుంటే ఇబ్బంది ఏమిటి..? మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం చాలా కాలంగా నాలాంటి వ్యక్తులు పోరాడుతున్నారని అన్నారు. 2029 ఎన్నికలకే ఈ రిజర్వేషన్ అమలు కావాలని ప్రధాని మోదీ భావించారు. కేంద్రం ప్రతిపాదించిన డిలిమిటేషన్ బిల్లు వల్ల తమిళనాడు, ఏపీ, కేరళ, తెలంగాణ, కర్ణాటక లాంటి రాష్ట్రాలకు సీట్లు పెరిగి ఉండేవి. డీఎంకే తీసుకున్న నిర్ణయం వల్ల మహిళలు నష్ట పోయారు... దక్షిణాది రాష్ట్రాలు నష్టపోయాయి. దేశంలో సగం జనాభా మహిళలే. ఈ విషయాన్ని ఇండి కూటమి పార్టీలు ఎందుకు గుర్తించటం లేదు..? మహిళా బిల్లు వీగిపోయేలా చేసిన ఇండి కూటమి ఎన్డీఏ ఓడించలేదు... మహిళలను ఓడించింది. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగాలని డీఎంకే కోరుకుంటోందా..? మహిళలకు రిజర్వేషన్లు అవసరం లేదని డీఎంకే కోరుతోందా...? 2027 సెన్సెస్ ప్రకారం చేస్తే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. రిజర్వేషన్ల కోసం ఎదురు చూస్తున్న మహిళల్ని డీఎంకే వంటి పార్టీలు నిరాశ పరిచాయి. కాంగ్రెస్ డీఎంకే రాజకీయాల కారణంగా మహిళలు ఓడిపోయారు. తమిళనాడుకు నీరు ఇచ్చేలా తెలుగు గంగ ప్రాజెక్టును గతంలో చేపట్టాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంతర్గతంగా నదుల అనుసంధానం చేపడుతున్నాం.గంగా కావేరీ అనుసంధానం జరిగితే దేశానికే నీటి కొరత తీరుతుంది. ప్రతీ ప్రభుత్వం జవాబుదారీతనంతో పారదర్శక విధానాలను అవలంభించాలని అన్నారు.

## భార్య పై కోపంతో భర్త ఆత్మహత్య



**జయభేరి, కడప :**

పాలు పొంగాయని భార్యపై కోపంతో భర్త ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కడప తాలూకా ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. తాలూకా ఎస్సై మహమ్మద్ రఫి వివరాల మేరకు.. కడప బాలాజీనగర్కు చెందిన వెంకటసుబ్బయ్య (53), అనురాధ దంపతులు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. వెంకటసుబ్బయ్య గతంలో గల్ఫ్ ఉండేవారు. ఇటీవల కడపకు వచ్చి దుకాణం పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. ప్రతి రోజు భార్యాభర్తలు చిన్న చిన్న విషయాలకు గొడవ పడుతుండేవారు. ఈనేపథ్యంలో ఆదివారం భార్య స్టవ్పై పాలు పెట్టడంతో అవి పొంగాయి. దీంతో భర్త నీకు ఎన్ని సార్లు చెప్పినా ప్రయోజనం లేదంటూ కోపంతో తలను గోడకేసి కొట్టుకునే క్రమంలో చిన్నగాయమైంది. దీంతో భయపడి భార్య బయటికి వచ్చి కూర్చుంది. ఈ సమయంలో భర్త ఇంట్లో ఫ్యాన్కు ఉరేసుకున్నారు. ఆమె కొద్ది సేపటికి ఇంట్లోకి వెళ్లి చూడగా భర్త ఫ్యాన్కు వేలాడుతుండడంతో కేకలు వేశారు. చుట్టుపక్కల వారు వచ్చి వెంకటసుబ్బయ్యను ఉరి నుంచి కిందికి దించిన కొద్ది సేపటికే మృతి చెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# వంద పడకల ఆస్పత్రి నిర్మాణాన్ని పూర్తి చేస్తాం

**ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 20 :**



అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం ఆయన యాదగిరి గుట్టలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలోని పాత బస్టాండ్ పాతగుట్ట రోడ్డులో వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు ఉపశమనం కలిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం యాదగిరిగుట్ట పట్టణంలోని 2వ వార్డు, 3వ వార్డుల్లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. రహదారి సౌకర్యాలు మెరుగుపడటం వల్ల ప్రజల రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు. యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులకు మద్దతు ధర కల్పించే లక్ష్యంతో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన పంటను విక్రయించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. యాదగిరిగుట్టలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకురావడం కోసం 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి భూమిపూజ చేశారు. వంద పడకల 153,154, 156,157 సర్వే నెంబర్లు గల ఆరు ఎకరాలలో రూ. 36 కోట్ల రూపాయలతో నిర్మించనున్నారు. ఈ ఆస్పత్రిని నిర్మించడం ద్వారా భవిష్యత్తులో ప్రజలకు ఎంతో ఉపయోగపడు తుందని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ఈ ఆసుపత్రిని నిర్మిస్తామని అన్నారు. ఈ ఆస్పత్రి నిర్మాణాన్ని ఒక సంవత్సర కాలంలో పూర్తి చేస్తామని అన్నారు. యాదగిరిగుట్ట ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, మౌలిక సదుపాయాలు,ఆరోగ్యం, వ్యవసాయం,గృహ నిర్మాణం వంటి అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజల అవసరాల మేరకు మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, యాదగిరిగుట్ట డిఎస్పి శ్రీనివాస్ నాయుడు, యాదాద్రి భువనగిరి జిల్లా వైద్యాధికారి మనోహర్,మున్సిపల్ కమిషనర్ లింగస్వామి, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, వైస్ చైర్మన్ బరిగే రమ్య రామచందర్, కౌన్సిలర్ బోడ రాధాసురేష్, బూడిద మధు, కాటబత్తిని స్వప్న ఆంజనేయులు, పెలిమెల్లి లావణ్య శ్రీధర్ కర్రె మాధవి ప్రవీణ్,సాధునేని ధన లక్ష్మి మధుకర్, ముక్కెర్ల మల్లేష్, పేరబోయిన సత్య నారాయణ,కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు బందారపు భిక్షపతి,మంగ సత్యనారాయణ, రూరల్ సీఐ శంకర్, మాజీ ఎంపీపీ శ్రీశైలం,డాక్టర్ గిరిధర్, డాక్టర్ పావని,ధాతార్ పల్లి గ్రామ సర్పంచ్ సరిత భాస్కర్, ఆర్ ఐ రామారావు,కాంగ్రెస్ నేతలు గౌలికార్ రాజేష్,సలాం, గుండు నరసింహా, గుడ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## మన్యం కొండలో వరాహ లక్ష్మి నరసింహ స్వామికి పూజలు

**అక్షయ తృతీయ సందర్భంగా ప్రత్యేక పూజలు**

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయమైన మన్యం కొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్దనున్న శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది అక్షయ తృతీయ సందర్భంగా శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామికి ఘనంగా పూజలు చేయడం అనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, పర్యవేక్షకుడు నిత్యానంద చారి, ప్రధాన పూజారులు రాజేష్, నర్సింహయ్య లతోపాటు దేవస్థానం పురోహితులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వర మహారాజ్ కి ఎమ్మెల్యే జిఎంఆర్ నివాళి



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సోమవారం అభ్యుదయ వాది శ్రీ బసవేశ్వర మహారాజ్ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ సమాజంలో కుల వ్యవస్థను, వర్ణ విభేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయవాది బసవేశ్వర మహారాజ్ అని అన్నారు.

# ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పంటను విక్రయించాలి

**రైతులకు దేవరకద్ర ఎమ్మెల్యే సూచన**

**జయభేరి, దేవరకద్ర :**



ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ పంటలు విక్రయించి మద్దతు ధర పొందాలని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సూచించారు. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని మార్కెట్ యార్డులో సోమవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... దేవరకద్ర నియోజకవర్గంలో మొదటిసారిగా మొక్కజొన్న పంటకు సంబంధించి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం మక్కలకు మద్దతు ధర క్వింటాల్ కు రూ.2,400గా నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పంటను విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు.

**ఇంటిగ్రేటెడ్ స్కూలును తరలించే ప్రసక్తే లేదు..**

ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఇథనల్ ఫ్యాక్టరీ కి దూరంగా తరలించాలని బిఆర్ఎస్ చేస్తున్న రాద్ధాంతంపై మీడియా ప్రతినిధులు ఎమ్మెల్యే జియంఆర్ ను ప్రశ్నించగా...ఎమ్మెల్యే జియంఆర్ స్పందిస్తూ... ఇంటిగ్రేటెడ్ స్కూలు ను అక్కడి నుండి తరలించే ప్రసక్తే లేదని, ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల నిజంగా కాలుష్యమే ఏర్పడితే ఇథనాల్ ఫ్యాక్టరీ నే ఈ ప్రాంతం నుండి బయటకి తరలిస్తామని స్పష్టం చేశారు.

ప్రధానంగా ఇథనాల్ ఫ్యాక్టరీ ని ఈ ప్రాంతానికి తీసుకువచ్చిందే బిఆర్ఎస్ పార్టీ, ఇథనాల్ ఫ్యాక్టరీ ఓనర్ బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు పార్థసారథి రెడ్డి అని పేర్కొన్నారు. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఇథనాల్ కంపెనీ ఈ ప్రాంతంలో స్థాపిస్తూ ఉంటే కమిషన్లు దోచుకుని, మాజీ ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్ రెడ్డి నోరు మెదపలేదని, అల తీరుపై మండిపడ్డారు. ఇంటిగ్రేటెడ్ స్కూలు ఈ ప్రాంతంలో ఏర్పడితే, భవిష్యత్తులో ఈ ప్రాంతం నుండి ఇథనాల్ కంపెనీని తరలించే ప్రమాదం ఉందని భావించి, ఆ కంపెనీ యాజమాన్యంతో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కుమ్మక్కై కమిషన్లు దండుకుని, ఈ ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు కాకుండా అభిప్రాయ సేకరణ పేరిట నాటకాలకు తెర లేపారని మాజీ ఎమ్మెల్యే తీరుపై ఎమ్మెల్యే జిఎంఆర్ విరుచుకుపడ్డారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు సంబంధిత అధికారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

**నిరుపేదలకు ఆశ్రయం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం - మున్సిపల్ అధ్యక్షుడు తుంకి రమేష్**

**జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 20:**



నిరుపేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం అని అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని మజీద్ పూర్ గ్రామంలో కుడుముల ఇందిరమ్మ, ఉద్దమర్రి అనసూజ, ఉద్దమర్రి సబిత లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా వాటికి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి పథకం ఒక గొప్ప వరం లాంటిదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకం నిరుపేదలైన ఇల్లు లేని కుటుంబాలకు ఎంతో మేలు చేస్తుందని వెల్లడించారు. గత పది పదిహేను సంవత్సరాల నుండి ఇల్లు లేనటువంటి పేదలందరికీ ఇది ఒక బంగారు అవకాశం గా భావించి అర్హులైన ప్రతి ఒక వ్యక్తికి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో , 11 వ వార్డు కౌన్సిలర్ సామల జశ్వంత్ రెడ్డి, 10 వ వార్డు కౌన్సిలర్ సరసం వనజ అశోక్ రెడ్డి,ఏ ఏం సి డైరెక్టర్ తుంకి భిక్షపతి , మాజీ సర్పంచ్ ఏళ్ల మల్లేష్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గిర్మాపూర్ నర్సింగ రావు గౌడ్, కనక దుర్గ అమ్మ వారి దేవస్థానం చైర్మన్ అబ్బగౌని భాస్కర్ గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్బగౌని జగదీశ్వర్ గౌడ్, అబ్బగౌని వినోద్ గౌడ్ కుడుముల వెంకటేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పా

## ఇసుక అక్రమ రవాణాను ఏవరూ అడ్డుకోవడంలేదు

**జయభేరి, విజయవాడ :**

పి.జె.ఆర్.ఎస్ లో కలెక్టర్ ను మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కలిసి పలు అంశాలపై ఫిర్యాదు చేసారు. మల్లాది విష్ణు మాట్లాడుతూ ప్రభుత్వం కళ్లుమూసుకుని చూసీ చూడనట్లు చిన్న చిన్న అంశాలను కూడా వదిలేస్తోంది. 12 అంశాల పై కలెక్టర్ కు అర్జీ ఇచ్చాం. ఎన్టీఆర్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. మన ఇసుకంతా తెలంగాణకు తరలిపోతుంటే ప్రభుత్వ శాఖలన్నీ ఏం చేస్తున్నాయి.ఒక్క శాఖ కూడా ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవడం లేదని అన్నారు. ఇందుకు కారణం ప్రజాప్రతినిధుల భాగస్వామ్యమే. పట్టాదారు పాసు పుస్తకాల విషయంలో జగన్ మోహన్ రెడ్డి పై చంద్రబాబు తప్పుడు ప్రచారం చేశారు. ఇప్పుడు రైతులకు చంద్రబాబు ప్రభుత్వం పట్టాదారు పుస్తకాలు ఇవ్వలేకపోతోంది. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కు ప్రతీ సోమవారం రైతులు అర్జీలతో వస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో చనిపోయిన వారికి కూడా పట్టాదారు పుస్తకాలు ఇస్తున్నారు. ఇంతకంటే ప్రభుత్వ వైఫల్యానికి మరొక నిదర్శనం ఏముంది. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించలేపోతోంది. సాక్షాత్తూ మంత్రి అచ్చెన్నాయుడే డబ్బుల్లేవంటున్నాడు. ప్రభుత్వమే చేతులు ఎత్తేస్తే రైతులను ఇంకెవరు ఆదుకుంటారు. పేదలకు మెరుగైన వైద్యం అందించే పరిస్థితి లేదు. వైద్యం కోసం వచ్చిన వారి నుంచి లంచాలు వసూలు చేస్తున్నారు. ఈ జిల్లాకు ఇంఛార్జి మంత్రిగా ఉన్నది ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యం కూడా ఇవ్వలేకపోతున్నారు. ఇందుకేనా ప్రజలు మీకు ఓట్లు వేసింది. అధికారులు ఏసీ గదులకే పరిమితమవుతున్నారు. సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దేవాలయాల్లో హుండీల్లోని సొత్తు కాజేస్తున్నారు. బంగారం పక్కదారి పడుతుంటే దేవాదాయశాఖ ఏం చేస్తుంది. దేవుడి మాన్యాలను కొట్టేస్తుంటే ఇంకెందుకు దేవాదాయశాఖ. రేషన్ బియ్యం దొంగలను పట్టుకోవడం మీకు చేతకాదా. విజయవాడ సెంట్రల్ నియోజక వర్గంలో 27 వేల మందికి జగన్ ఇళ్లపట్టాలిచ్చారు.



▶▶ మొదటిపేజీ తరువాయి

## పాపాల భైరవుడు మళ్లీ ఎందుకు రావాలి?

గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి, నాటి పీసీసీ చీఫ్ డీ శ్రీనివాస్ నేతృత్వంలో కాంగ్రెస్ ఎలా అయితే అధికారంలోకి వచ్చిందో రాబోయే రోజుల్లో తాను, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం అని చెప్పుకొచ్చారు. 2034 ఎన్నికల వరకు కాంగ్రెస్ అధికారంలో ఉండం ఖాయమని... ఇక బీఆర్ఎస్ సర్దుకోవాల్సిందే అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

**రైతు భరోసా నిధులు విడుదల**

అంతకుముందు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండం నస్తూర్‌పల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రెండో విడత రైతు భరోసా నిధులను విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి సాయంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి 40 లక్షల రైతు ఖాతాల్లోకి రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా నస్తూర్‌పల్లి గ్రామంలో నిర్వహించిన రైతు ఉత్సవాల్లో పాల్గొన్నారు. తొలుత గ్రామంలో రైతులతో కలిసి రైతు ఉత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభ వేదికగా కంప్యూటర్‌పై బటన్ నొక్కి రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈరోజు రూ. 2,200 కోట్ల నిధులను విడుదల చేయగా, ఇప్పటివరకు రైతు భరోసా కింద రూ. 5,700 కోట్లు విడుదల చేసినట్టు చెప్పారు. వచ్చే నెలలో మరో రూ.3,300 కోట్లు విడుదల చేస్తామని తెలిపారు.

**ఈ దేశానికి రైతులే వెన్నెముక**

‘ఈ దేశానికి వెన్నెముక రైతులే. రైతులను ఆదుకుని వారిని నిటారుగా నిలబెట్టే బాధ్యత ప్రభుత్వం తీసుకుంది. రైతు సంక్షేమమే మా విధానం’అని రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.‘రూ. 2 లక్షల మేరకు రుణమాఫీ చేస్తామని మాటిచ్చి, అధికారం చేపట్టిన ఏడాదిలోపే 25.35 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశాం. గతసారి కేవలం 9 రోజుల్లోనే 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా ఇచ్చాం. వ్యవసాయం దండగ కాదు పండుగ కావాలన్నదే మా సంకల్పం. రైతుల కళ్లల్లో ఆనందం చూడాలన్నదే మా లక్ష్యం. అందుకే సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసుకుంటూ ముందుకు వెళుతున్నాం’ అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. దేశంలోనే రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన తొలిపార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. ఈ రైతు ఉత్సవాల్లో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , వివేక్ వెంకటస్వామితో పాటు ప్రభుత్వ విప్‌లు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన మాజీమంత్రి

సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన మాజీమంత్రి జీవన్ రెడ్డి**

మాజీమంత్రి టీ జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ మాజీమంత్రి జీవన్ రెడ్డి మెడలో పార్టీ కండువాకప్పి స్వాగతించారు. జగిత్యాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ వేదికగా జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీమంత్రి జీవన్ రెడ్డి ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో ఇటీవలే భేటీ అయిన సంగతి తెలిసిందే.లంచ్ భేటీలో పాల్గొన్నారు. ఈ భేటీలో జీవన్‌రెడ్డిని కేసీఆర్ తన ఇంట్లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాజీమంత్రి జీవన్ రెడ్డిని ఆత్మీయంగా పలకరించారు.ఈ సందర్భంగా కేసీఆర్‌ను పలకరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. ‘అన్నా.. నన్ను దేవుడే పంపిండు. మీతో కలిసి పని చేయమని’ అంటూ కేసీఆర్‌ను ఆప్యాయంగా ఆలింగనం చే
~~సుకున్నారు. దీంతో జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరిక ఇక లాంఛనమే అన్నది~~
తేలిపోయింది.ఈ సందర్భంగా ఇరువురు తాజా రాజకీయ పరిణామాలపై చర్చించుకున్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన జీవన్ రెడ్డి ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీ నేతలతో టచ్‌లోకి వెళ్లారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తమ పార్టీలోకి రావాలని మాజీమంత్రి జీవన్ రెడ్డిని ఆహ్వానించగా కేసీఆర్‌తో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటానని ప్రకటించారు. ఈ క్రమంలో ఈ భేటీ జరిగింది. ఈ క్రమంలో ఏప్రిల్ 20న పార్టీలో చేరతానని కేసీఆర్‌తో భేటీ అనంతరం ప్రకటించారు.

**మీతో కలిసి పనిచేయమని దేవుడే పంపించాడు: జీవన్ రెడ్డి**

తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నదని కేసీఆర్‌తో మాజీమంత్రి జీవన్ రెడ్డి అన్నారు. మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్ల కైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది’ అంటూ మాజీమంత్రి జీవన్ రెడ్డి తన మనసులోని మాటను బయటపెట్టారు. ఇకపోతే కేసీఆర్ నివాసానికి తొలిసారి వచ్చిన మాజీమంత్రి జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా. కె.సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

**బీఆర్ఎస్ పార్టీలోకి జీవన్ రెడ్డిని ఆహ్వానించిన కేటీఆర్**

అంతకుముందు మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించినట్లు ఆ పార్టీ వర్కిగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచనల మేరకు జీవన్ రెడ్డిని తమ సహచరులందరితో కలిసి సాదరంగా ఆహ్వానించేందుకు వచ్చాం అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ‘2014 ఎన్నికలకు ముందే కేసీఆర్ జీవన్ రెడ్డిని ఆహ్వానించారు. కానీ నిబద్ధత గల నాయకుడిగా ఆయన కాంగ్రెస్‌తోనే కొనసాగారు.కేసీఆర్, జీవన్ రెడ్డి బంధం ఈనాటిది కాదు. 2 జూన్ 2014లో ముఖ్యమంత్రిగా పదవి చేపట్టాక మొట్టమొదటి సారి జగిత్యాలకు వచ్చారు. ఆ రోజు బోర్నపల్లి బ్రిడ్జి గురించి జీవన్ రెడ్డి కేసీఆర్‌ను అడిగారు. ఆయన అడిగిందే తడవుగా కరీంనగర్ జిల్లాలో మొట్టమొదటి సాంక్షన్ ఇచ్చారు’అని కేటీఆర్ గుర్తు చేశారు.






# ఓబన్న ఆశయాలు.. సకల జనులకు ఆదర్శం

- ఓబన్న విగ్రహావిష్కరణ సభలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

**జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 20 :**

తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన తొలి తరం స్వాతంత్ర సమర యోధుడు ఒడ్డే ఓబన్న విగ్రహాన్ని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తో కలిసి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ ఓబన్న ఆశయాలతో అందరూ ముందుకు సాగాలని ఆయన స్ఫూర్తితో ప్రగతి పథంలో నడవాలని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అందరికీ అమలు పరుస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలుమల్లు, గౌరవ అధ్యక్షులు పీట్ల మల్లేష్, విగ్రహ దాతలు, అన్నదాతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వడ్డె ఒబన్న కమిటి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పల్లపు బాలయ్య, గౌరవాధ్యక్షులు దండ్లవెంకటయ్య, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణిభరత్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివరాత్రి దానయ్య, శివరాత్రి స్వామి, బోదాసు మహేష్, స్వామి, సురేష్, నాగేష్, బానుచందర్, మహేష్, శివ, రవి, రాజు, నరసింహ, పోశయ్య, మల్లయ్య, శ్రీను, రాజు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నృసింహుని సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు



**జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 20:**

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహ స్వామి వారిని సోమవారం మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీలక్ష్మి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు వారికి వేద ఆశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# యాదగిరిగుట్ట డిపో బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ




**జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 21:**

టీజీఎస్ఆర్టీసీ యాదగిరిగుట్ట డిపో బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆలకుంట్ల ఎల్లయ్య,ఉపాధ్యాక్షులుగా కసరబోయిన నగేష్, వడ్లగొండ భాస్కర్,జి ప్రవీణ్ కుమార్,బి.వెంకటాచారి, ప్రధాన కార్యదర్శిగా దొంకెన వెంకటేష్ గౌడ్, సహాయ కార్యదర్శిగా మిట్ట రమేష్ గౌడ్, కోశాధికారిగా మేన సురేందర్,గ్యారేజి సెక్రటరీగా అన్నం ప్రవీణ్,గ్యారేజ్ సహాయ కార్యదర్శిగా బాయిని రాము, ముఖ్యసలహాదారులుగా మొగిలి నర్సయ్య, కార్యవర్గ సభ్యులు ముక్కెర్ల ఆంజనేయులు,కాటమర్తి రవికుమార్,గడ్డం రాజు, సీహెచ్ రమణ, ఎస్.సత్యవతి, బి.నర్సయ్య, శ్రీనివాస్,మల్లేష్, శేఖర్ ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు సీహెచ్ సంపత్ ముదిరాజ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మహ్మద్ సాజీద్, రాష్ట్ర కార్యదర్శి సోకం వెంకటయ్య, జాయింట్ సెక్రెటరి ఆనంతుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జనగర్జన సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు

**జయభేరి, డిండి :**

మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ఓర్సు ముత్యాలు రానున్న ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని బిఆర్ఎస్ నాయకుడు ఓర్సు ముత్యాలు. అన్నారు సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైనది అన్నారు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు జగిత్యాలలో బహిరంగ సభను ఎన్నో అడ్డంకులు వచ్చిన సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసిన డిండి మండలం వావిల్ కోల్ వడ్డెర గూడెం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు.

# రామాలయం వద్ద బ్రిడ్జి నిర్మాణానికి రూ.2.5 కోట్లు మంజూరు

- బ్రిడ్జి నిర్మాణ పనులపై మంత్రి కోమటిరెడ్డిని కలిసిన - చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి
- చైర్మన్ పనితీరుపై ప్రశంసల జల్లు

**జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 20:**



ఎన్నికల సమయంలో ప్రజలకు హామీలు ఇవ్వడమే కాదు, ఆ హామీలను నెరవేర్చినప్పుడే నిజమైన నాయకులకు తగిన గుర్తింపు లభిస్తుంది. సమస్యల పరిష్కారంలో ముందుండి ప్రజా అవసరాలు తీర్చుతున్నారు అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి. స్థానిక ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న అలియాబాద్ నుంచి బాబా గూడా వెళ్లే ప్రధాన రహదారిపై రామాలయం సమీపంలో బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి మున్సిపల్ చైర్మన్ ప్రత్యేకంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి ఇక్కడి సమస్యను విన్నవించారు. చైర్మన్ సమగ్రంగా ప్రతిపాదనలు వివరించడంతో మంత్రి సానుకూలంగా స్పందించి రూ.2.5 కోట్ల నిధులను మంజూరు చేశారు. ఈ నిర్ణయం వెలువడిన వెంటనే అలియాబాద్ ప్రాంత వాసుల కళ్లలో సంతోషం వెల్లివిరిసింది. ఎన్నో ఏళ్లుగా వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఈ బ్రిడ్జి నిర్మాణం ఎంతో ఉపశమనం కలిగించనుంది. ముఖ్యంగా ఉద్యోగులు, రైతులు ఈ మార్గంపై ఆధారపడుతున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌కు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.

ప్రస్తుతం వర్షాలు పడినప్పుడల్లా నీటి ప్రవాహం పెరగడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయే పరిస్థితి ఉండేది. అత్యవసర పరిస్థితుల్లో కూడా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వచ్చేది. బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తరువాత ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. రహదారి అనుసంధానం మెరుగుపడడంతో పాటు సమీప గ్రామాల మధ్య రవాణా సౌకర్యానికి ఆటంకం తొలగిపోతుందని వారు సంతోషం వ్యక్తం చేశారు. కాగా ఈ నిధులు మంజూరు చేయడం పట్ల అలియాబాద్ గ్రామ ప్రజలు చైర్మన్ కృషిని ప్రశంసించారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవడం నాయకత్వ లక్షణమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి మాట్లాడుతూ అలియాబాద్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యమని ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపడం తన కర్తవ్యంగా భావిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు తీసుకువచ్చి మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని వారు స్పష్టం చేశారు. ఈ నిధులు మంజూరు చేయడం పట్ల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కాగా చైర్మన్ చురుకుదనాన్ని అభినందిస్తూ, తక్షణ స్పందనతో అభివృద్ధి పనులు సాధించడం పట్ల స్థానిక ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రజలకు ఉపయోగపడే ప్రతి పనిని ముందుకు తీసుకువెళ్లడంలో ఆమె చూపిస్తున్న పట్టుదల అలియాబాద్ అభివృద్ధికి దోహదం చేస్తోందని పేర్కొంటున్నారు. మొత్తంగా చూస్తే, రూ.2.5 కోట్ల బ్రిడ్జి నిర్మాణానికి నిధుల మంజూరు అలియాబాద్ మున్సిపాలిటీకి ఒక మైలురాయిగా నిలవనుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తరువాత ప్రాంతీయ రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, భవిష్యత్తు అభివృద్ధికి కూడా మార్గం సుగమం అవుతుందని పలువురు భావిస్తున్నారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ ముద్దం సుధాకర్ రెడ్డి, కంఠం శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ ధ్యేయం

- మాజీ కౌన్సిలర్ కౌడె మహేష్

**జయభేరి, మేడ్చల్ :**



పేదల సొంతింటి కల ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుందని మేడ్చల్ మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ అన్నారు. సోమవారం మేడ్చల్ సర్కిల్ మేడ్చల్ డివిజన్ కు చెందిన యాదారం మంజుల అశోక్, సాదరి దుర్గమ్మ, తలారి భాగ్యలక్ష్మి సురేష్, గొంగుల వెంకటమ్మ నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డితో కలిసి మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని, పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు, పట్టణాలు లేవని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ హౌసింగ్ కార్పొరేషన్ డిఇ అశోక్ రెడ్డి, ఏఇ సుభాష్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ ఉదండపురం సత్యనారాయణ, మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ, మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగరేణి పోచయ్య, బొక్క రఘుపతి రెడ్డి, రామన్నగారి సంతోష్ గౌడ్, బండి శ్రీనివాస్ గౌడ్, పంజగారి ఆంజనేయులు, నవీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజలు వడదెబ్బ తలగకుండా జాగ్రత్తలు పాటించాలి

- లక్ష్మీపురంలో హెల్ప్ క్యాంపు ఏర్పాటు
- సర్పంచ్ నల్ల ఆంజనేయులు

**జయభేరి, దంతాలపల్లి, ఏప్రిల్ 20 :**

మండలం లక్ష్మీపురం ఎండలు తీవ్రంగా,పెరుగుతుండడంతో ప్రజల అప్రమత్తంగా ఉండాలని గ్రామ సర్పంచ్ నల్ల ఆంజనేయులు అన్నారు సోమవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రజలకు హెల్త్ క్యాంపు నిర్వహించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రజలకు బిపి షుగర్ పలు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి తగిన మందులను అందించారు ఎండ తీవ్రత గురికాకుండా ప్రజలు ఉదయము 11:00గంటలలోపు సాయంత్రం నాలుగు గంటల తర్వాత పనులు చేసుకోవాలని సూచనలు తెలియజేశా ఏండాకాలం ఓఆర్ఎస్ ప్యాకెట్స్ వాడుకోవాలని అవి వారికి అందజేశారు.

# క్షయ వ్యాధికి భయపడ వద్దు సరైన చికిత్స ఉంది

- డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓడాక్టర్ సుధీర్ రెడ్డి!

**జయభేరి, దంతాలపల్లి, ఏప్రిల్ 20:**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం క్యాంప్ దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిజిటల్ ఛాతి ఎక్సరే మిషన్ను డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి ప్రారంభించి, క్షయ వ్యాధి తెమడ పరీక్ష లో బయటపడనిది ఎక్స్రే ద్వారా ప్రాథమికంగా తెలుసుకోవచ్చన్నారు, జిల్లాలో ఐరస్కు గ్రామాలను ఎంపిక చేసి, ఆ గ్రామాలకు నేరుగా వెళ్లి ఛాతి ఎక్స్రే పరీక్షలు జరుపుతున్నామన్నారు, క్షయ వ్యాధి మందులు వాడేవారు రెండు మండలాల (నరసింహుల పేట, దంతాలపల్లి) లో రోగులు 21 మంది ఉన్నారని తెలిపారు. చివరగా సమాజం నుండి క్షయ వ్యాధిని పూర్తిగా లేకుండా చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ క్యాంపు లో హెచ్ఐవి పరీక్షలు మరియు ఛాతి ఎక్స్రేలు 44 మందికి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కవిత సిహెచ్ఓ విద్యాసాగర్ డిపి ఏమో వనకర్ రెడ్డి హెచ్ వి సుజాత రేడియోగ్రాఫర్ విజేందర్ టీబీ నోడల్ సూపర్వైజర్ చలపతిరావు. ల్యాబ్ టెక్నీషియన్ శరత్ బాబు, సత్యనారాయణ శ్రీనివాసులు కవిత స్వర్ణ కళావతి ఆశాలు ఉమా విమల పుష్పలీల పాల్గొన్నారు.

# సీసీ రోడ్ పనులను 5వ వార్డు కౌన్సిలర్ నేనావత్ శ్రీకన్య సేవ్య పరిశీలించారు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మున్సిపాలిటీ 5వ వార్డు పరిధిలోని కట్టెలమిల్ల నుండి వేదా రెస్టారెంట్ వరకు నిర్మించబడుతున్న సీసీ రోడ్ పనులను 5వ వార్డు కౌన్సిలర్ నెనవత్ శ్రీకన్య సేవ్య నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనులను నాణ్యంగా , వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడం ఈ పనుల ప్రధాన ఉద్దేశ్యం.

# ఘనంగా నారా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**జయభేరి, కొండమల్లేపల్లి :**



కొండమల్లేపల్లిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ వస్కుల కృష్ణయ్య ఆదేశాల మేరకు మల్లేపల్లి మండల కేంద్రంలో TNSF నల్గొండ పార్లమెంట్ అధ్యక్షుడు వస్కుల రాజేష్ ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వస్కుల రాజేష్ పార్టీ కార్యకర్తలు, విద్యార్థి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా TNSF నల్గొండ పార్లమెంట్ అధ్యక్షుడు వస్కుల రాజేష్ మాట్లాడుతూ.. అపర చాణక్యుడు, విజన్ 2047 సృష్టికర్త నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత నాయకుడు ఆయన. ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోవడమే కాకుండా, తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థి, యువతకు ఆయన ఎప్పుడూ ఒక స్ఫూర్తిప్రదాతగా నిలుస్తారు అని అన్నారు ఈ కార్యక్రమంలో నర్సర్లపల్లి యువ నాయకుడు కటమోని వెంకటేష్ , యూత్ అధ్యక్షుడు పెరికేటి శ్రీనివాస్ చారి , బనావత్ కిషన్ నాయక్ , శ్రీకాంత్ చారి, అనిల్, ఫయాజ్, లాలు, శ్రీను, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

# చిత్రియాల గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమం




**జయభేరి, చిత్రియాల :**

చిత్రియాల గ్రామంలో సర్పంచ్ చాట్ల చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో రెండు ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్లు,టీచర్లు, గ్రామ ఉప సర్పంచ్, యువకులు , విద్యావంతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాలని, ప్రభుత్వం నుండి అన్ని సౌకర్యాలు అందుతాయని,అర్హత సాధించిన ఉపాధ్యాయులు సరిపడా ఉన్నారని గ్రామస్తులు సరిగ్గా ఉపయోగించుకోవాలని కోరారు.

# కవితక్క నూతన రాజకీయ ప్రస్థానానికి మహేశ్వరంలో భారీ ట్రాక్టర్ల ర్యాలీతో దద్దరిల్లిన నియోజకవర్గ కేంద్రం

- ఏప్రిల్ 25న మేడ్చల్ వేదికగా చారిత్రాత్మక ప్రకటనకు మద్దతుగా కదిలిన రైతన్నలు.
- 'ప్రశ్నించు - పోరాడు - పరిష్కరించు' నినాదంతో కొత్త పార్టీ ఆవిర్భావం.
- తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభకు ఊరూరా సన్నద్ధం.



**జయభేరి, రంగారెడ్డి జిల్లా:**

తెలంగాణ ఆడబిడ్డ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు గౌరవనీయులు కల్వకుంట్ల కవితక్క గారు ప్రకటించబోయే నూతన రాజకీయ ప్రస్థానానికి మద్దతుగా మహేశ్వరం నియోజకవర్గంలో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఈ నెల 25వ తేదీన మేడ్చల్ వేదికగా జరగనున్న నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావ సభకు మద్దతుగా, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు యువజన విభాగం నాయకుడు కర్నాటి చంద్రకాంత్ నేతృత్వంలో రైతుల భారీ ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. ఈ భారీ ర్యాలీని తెలంగాణ జాగృతి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కంచర్ల శివారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంచాల వరలక్ష్మి, కోళ శ్రీనివాస్, జిల్లా ఇన్చార్జ్ తాండ్ర శ్రీనివాసరావు, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు మంచిరెడ్డి విజయ్ కిరణ్ రెడ్డి కలిసి జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల సాధికారత మరియు సర్వోదయ తెలంగాణే ధ్యేయంగా కవితక్క అడుగులు వేస్తున్నారని నాయకులు కొనియాడారు. "నీళ్లునిధులునియామకాలు" అనే ఆకాంక్షలు గత మరియు నేటి ప్రభుత్వాల హయాంలో సంపూర్ణంగా నెరవేరలేదని, అందుకే "ప్రశ్నించు పోరాడు పరిష్కరించు" అనే నినాదంతో కవితక్క గారు ప్రజల పక్షాన నిలబడతారని స్పష్టం చేశారు. 20 ఏళ్ల పోరాట స్ఫూర్తి: గత రెండు దశాబ్దాలుగా తెలంగాణ ఉద్యమంలోనూ, రాష్ట్ర ఆవిర్భావంలోనూ కవితక్క పోషించిన పాత్ర అద్వితీయమని, ఇప్పుడు సామాజిక మార్పు కోసం ఆమె చేపడుతున్న ఈ కొత్త ఉద్యమానికి ప్రజలందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 25న మేడ్చల్ వేదికగా జరిగే కొత్త పార్టీ ఆవిర్భావ సభకు జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం నుండి మహిళలు, యువకులు, రైతులు మరియు విద్యార్థులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేదభవాని, కటికల కోటేశ్వర్, రాయకంటి జగన్, కప్పాటి శివరామకృష్ణా రెడ్డి, భారీ సంఖ్యలో రైతులు, యువకులు, తెలంగాణ జాగృతి కార్యకర్తలు పాల్గొన్నారు. కవితక్క రాకను ఆహ్వానిస్తూ ర్యాలీ పొడవునా వినిపించిన నినాదాలతో మహేశ్వరం మార్మోగింది.

---



## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జన్మదిన సంబరాలు

**జయభేరి, చింతపల్లి :**

చింతపల్లి మండలం వెంకటంపేట (తీదేడు) గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను జూలూరు శ్రీధర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించినారు. కేక్ కట్ చేసి స్వీట్స్ తినిపించుకున్నారు. నారా చంద్రబాబునాయుడు ఆయు ఆరోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

---

## ఎద్దు నాగేష్ చాలివేంద్రం ఏర్పాటు




**జయభేరి, మేడ్చల్ :**

ప్రజలకు సేవ చేయడం బాధ్యతగా భవిస్తూ ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని వారి దాహార్దిని తీర్చేందుకు చాలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తుంకుంటా మాజీ సర్పంచి ఎద్దు నాగేష్ తెలిపారు. సోమవారం తుంకుంటా డివిజన్లలో వేసవి నేపథ్యంలో బాటసారుల, ప్రయాణికులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎద్దు నాగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చాలివేంద్రం ఏర్పాటు చేయడం ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. మండుతున్న ఎండల్లో ప్రయాణికులు, కార్మికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో చల్లని తాగునీరు అందించడం ద్వారా ఈ చలివేంద్రం వారికి ఉపశమనం కలిగిస్తోందని ప్రజలు ఇలాంటి చాలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

---

## సత్తెనపల్లిలో నర్సు ఆత్మహత్య



**జయభేరి, సత్తెనపల్లి :**

సత్తెనపల్లిలోని వావిలాల నగర్ లో ఓ ప్రైవేట్ ఆస్పత్రి నర్సు బలవన్మరణానికి పాల్పడ్డారు. గోవర్ధిని (40) ఆదివారం అర్ధరాత్రి తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికంగా ఓ ఆర్ఎంపి ఆస్పత్రిలో పనిచేస్తున్న ఆమె మృతి కాలనీలో కలకలం రేగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. ఆస్పత్రిలో గొడవ జరిగిందని, డాక్టర్ కొట్టారని ఆమె కొడుకు ఆరోపిస్తున్నారు.

---

# ఘనంగా శ్రీ సిద్దేశ్వర మెన్స్ అండ్ కిడ్స్ బట్టల షోరూం ప్రారంభోత్సవం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి




**జయభేరి, మేడిపల్లి :**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని టెలిఫోన్ కాలనీలో రజిత శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సిద్దేశ్వర మెన్స్ అండ్ కిడ్స్ వేర్ బట్టల షోరూం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ రాపోలు రాములు, బొమ్మక్ రమేష్, దానగళ్ళ యాదగిరి, బోడుప్పల్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సమతా యాదవ్ తదితరులు పాల్గొని షోరూం ను ప్రారంభించారు. మారుతున్న కాలంతో పాటు అధునాతన డిజైన్లతో, పిల్లలకు, యువకులకు నచ్చే విధంగా నాణ్యమైన దుస్తులను అందిస్తూ వస్త్ర వ్యాపారంగంలో దినదినాభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు డివిజన్ నాయకులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

---

# చిన్నారుల విద్యా ప్రస్థానంలో ప్రీ స్కూల్ కీలకం

- కేవీ రెడ్డి నగర్ లో కిడ్స్ జీ స్కూల్ ప్రారంభించిన సాయిపేట శ్రీనివాస్



**జయభేరి, మేడ్చల్ :**

చిన్నారుల విద్యా ప్రస్థానంలో ప్రీ స్కూల్ కీలక పాత్ర పోషిస్తోందని గుండ్లపోచంపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కేవీ రెడ్డి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కిడ్స్ జీ ప్రీ స్కూల్ ను సాయిపేట శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులోనే పిల్లల మేధస్సు, భావోద్వేగాలు, సామాజిక నైపుణ్యాలు వేగంగా అభివృద్ధి చెందే సమయంలో ప్రీ స్కూల్ ద్వారా సరైన మార్గదర్శనం లభిస్తుందన్నారు. ప్రీ స్కూల్ విద్య పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, పాఠశాల విద్యకు సులభంగా అలవాటు పడేలా చేసి పిల్లలలో సామర్థ్యం, ఆలోచనా శక్తి కూడా పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేవీ రెడ్డి నగర్ కిడ్స్ జీ బ్రాంచ్ హెడ్స్ నాగ భవాని, హేమంత్ స్కూల్ సిబ్బంది సరస్వతీ, నేహా, విజయేందర్ రెడ్డి, అశోక్, ఆయమ్మ సునీత, నాయకులు దొడ్ల నాగరాజు, సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

---

# వీరప్పయ్య స్వామి దేవస్థానంలో భక్తులకు అన్నదానం



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానంలో సోమవారం భక్తులకు స్థానికులైన దేవస్థానం మాజీ చైర్మన్ కొండ భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. దేవస్థానంలో ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానంలో బసవ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి దాదాపు 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కొండ భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు భక్తులకు ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించిన కొండ భాస్కర్ రెడ్డి దంపతులకు దేవస్థానం పురహితులు ఆశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భోజనాలు చేశారు.

---

# కవితక్క నూతన రాజకీయ ప్రస్థానం విజయవంతం కావాలి

- మహేశ్వరం శివగంగా క్షేత్రంలో ఘనంగా ప్రత్యేక పూజలు

**జయభేరి, మహేశ్వరం, ఏప్రిల్ 20:**

తెలంగాణ ఆడబిడ్డ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈనెల 25వ తేదీన మేడ్చల్ వేదికగా ప్రకటించబోయే నూతన రాజకీయ పార్టీ ప్రజాదరణ పొంది, ప్రజల ఆశీస్సులతో విజయపథంలో సాగాలని కోరుతూ మహేశ్వర నియోజకవర్గ కేంద్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తెలంగాణ జాగృతి యువజన నాయకుడు కర్నాటి చంద్రకాంత్ ఆధ్వర్యంలో స్థానిక ప్రసిద్ధ శివగంగా దేవాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచాల వరలక్ష్మి, కోల శ్రీనివాస్, జిల్లా ఇంచార్జ్ తాండ్ర శ్రీనివాస్ తో కలిసి తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కవితక్క పేర గోత్రనామలతో స్వామివారికి నమక చమాకాలతో పంచామృత అభిషేకం, బిల్వార్చనలు నిర్వహించి, రాబోయే రాజకీయ మార్పు తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని నేతలు ప్రార్థించారు.ఈ పూజా కార్యక్రమం అనంతరం వారు మాట్లాడుతూ"తెలంగాణ అస్తిత్వం కోసం, ప్రజల ఆకాంక్షల కోసం కవితక్క గారు అడుగులు వేస్తున్నారు. ఏప్రిల్ 25న మేడ్చల్ వేదికగా జరగబోయే ప్రకటన ఒక చారిత్రాత్మక ఘట్టం కాబోతోంది. ప్రజలందరి ఆశీస్సులు ఆమెకు మెండుగా ఉన్నాయని" వారు ఆకాంక్షించారు.

---



## విశ్వవిశ్వాని కళాశాలలో ఎన్యూమరేటర్లకు శిక్షణ

- శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన జోనల్ కమిషనర్ ఐఏఎస్ సంచిత్ గంగ్వార్

**జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 20:**

శామీర్ పేట డివిజన్ పరిధిలోని తుంకుంట లోని విశ్వవిశ్వాని కళాశాలలో జనగణన2027 కు సంబంధించి ఎన్యూమరేట్, సూపర్ వైజర్ లకు 3 రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. కాగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని మల్కాజ్గిరి జోనల్ కమిషనర్ ఐఏఎస్ సంచిత్ గంగ్వార్ పరిశీలించారు. అనంతరం శిక్షణ ఎలా జరుగుతుంది అంటూ నిర్వాహకులను ఆరా తీశారు. ఇక శిక్షణ సమయంలో అన్ని వసతులు కల్పించాలని డిప్యూటీ కమిషనర్ ఎన్ .వసంత ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి లు ఏ ఇ ఇ లు తదితరులు పాల్గొన్నారు

---

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం గూలకొండ, నాగారం గ్రామాలలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. అలాగే గూరకొండలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే పాల్గొని ఇంటి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తమ కుటుంబం తరఫున ఇంటి లబ్ధిదారులకు నూతన వస్త్రాలను ఎమ్మెల్యే అందజేశారు. దీంతో ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

---

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని చిన్నచింతకుంట మండలం పర్దిపూర్ లో సోమవారం దేవరకద్ర నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శివ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆయనను ఎమ్మెల్యే జీఎంఆర్ ఘనంగా స్వాగతం పలికారు.

---

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 20 :**

తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన సామల వెంకటయ్య నేత ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి బిజెపి మాజీ మండల కార్యదర్శి, గ్రామ 5వ వార్డు సభ్యుడు బత్తుల అనిల్ కుమార్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మేకల గణేష్, ప్రధాన కార్యదర్శులు మేకల రాజు, ఎర్ర ప్రశాంత్, బొడ్డేల్లి శ్రీనివాస్, శేఖర్, అజయ్, నీలం చరణ్, గుజ్జుక మహిపాల్, బత్తుల రాజు పాల్గొన్నారు.

---

## సైన్స్ లాబ్ భవనం కొరకు భూమి పూజ

- గంధమల్ల సర్పంచ్ బొత్త రాములు



**జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 20 :**

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణం కోసం సోమవారం గ్రామ సర్పంచ్ బొత్త రాములు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనరా బ్యాంక్ సిఎస్ ఆర్ ఫండ్ కింద పది లక్షల రూపాయల వ్యయంతో సైన్స్ ల్యాబ్, ల్యాబ్ మెటీరియల్ ఫర్నిచర్ సానిటేషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి బాలరాజు, ప్రధానోపాధ్యాయురాలు లక్కు సుజాత, ఏపిపిసి చైర్మన్ భవిత, వార్డు సభ్యులు సాగర్ల ఎల్లేష్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం యాకూబ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉప్పెనతోనే.. ఊహించని వరం!



ఉప్పెనతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన క్యూట్ గర్ల్ కృతి శెట్టి... వరుస సినిమాలు చేస్తున్నా విజయాలు మాత్రం ఆమెను వరించడంలేదు. శ్యాం సింగరాయ్, బంగార్రాజు లాంటి హిట్లు పడ్డప్పటికీ ఆ తరువాత చెప్పుకోదగ్గ సినిమాలేవీ ఆడలేదు. అయినా కూడా వరుస ఆఫర్లు అందుకుంటున్నది. తాజాగా 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'తో తమిళ యాక్టర్ ప్రదీప్ రంగనాథన్‌తో జతకట్టి థియేటర్లలో సందడి చేస్తున్నది కృతి. ఆర్టిస్ట్‌గా హిందీ చిత్రం సూపర్ 30లో చిన్న పాత్రలో నటించాను. కొన్నాళ్లకు 'ఉప్పెన' సినిమాతో నా సినీ ప్రయాణం మొదలైంది. టాలీవుడ్‌లో అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో వచ్చిన సినిమాలన్నీ ఇప్పటివరకు బ్లాక్ బాస్టర్సే. అన్ని సినిమాల్లో కావాల్సినంత కామెడీ దొరుకుతుంది. ఆయన సినిమాల్లో నటించాలనే కోరిక చాలా రోజుల నుంచి ఉంది. 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన ఆయన అడక్కుండానే నాకు వరం ఇచ్చేశారు. ఆయన చేస్తున్న ప్రస్తుత సినిమాలో అవకాశం ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది. సోషల్ మీడియాలో ఏఐ సృష్టిస్తున్న అలజడి అంతా ఇంతా కాదు. ఇటీవల ఒక వ్యక్తితో నేను సన్నిహితంగా ఉన్నట్లు ఫేక్ ఫొటో ఒకటి వైరలైంది. అది చూసి మా అమ్మ ఆందోళనకు గురైంది. సెలెబ్రిటీలకే ఇలాంటి పరిస్థితి ఉంటే, సామాన్య మహిళల భద్రత గురించి ఆలోచిస్తేనే భయంగా ఉంది.




# ఇంటర్నేషనల్ లెవెల్ మా లక్ష్యం

## 'రాకా' సౌండింగ్‌పై సాయి అభ్యంకార్ ఆసక్తికర వ్యాఖ్యలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా, కోలీవుడ్ టాలెంటెడ్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రయోగాత్మక చిత్రం 'రాకా' ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఫస్ట్ లుక్ విడుదలతోనే భారీ సెన్సేషన్ క్రియేట్ చేసిన ఈ సినిమా, అంచనాలను అమాంతం పెంచేసింది. దీనికి తోడు తాజాగా విడుదలైన థీమ్ ట్రాక్ కూడా ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను దక్కించుకుని, సినిమాపై మరింత హైప్ తీసుకువచ్చింది. ఈ నేపథ్యంలో సినిమా సంగీత దర్శకుడు సాయి అభ్యంకార్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'రాకా' ప్రాజెక్ట్ కోసం మొదటిసారి అట్లీని కలిసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్న సాయి అభ్యంకార్, ఈ సినిమాకి మ్యూజిక్ విషయంలో దర్శకుడికి చాలా క్లియర్ విజన్ ఉందని వెల్లడించాడు.
ఈ సినిమా కోసం ఎలాంటి సౌండ్ కావాలి, ట్రాక్ ఎలా ఉండాలి అన్నది అట్లీ గారికి ముందే క్లియర్‌గా తెలుసు. ఆయన ఆలోచనలకు అనుగుణంగా నేను సిద్ధం చేసిన థీమ్ ట్రాక్ ఆయనకు, అలాగే అల్లు అర్జున్ గారికి ఎంతో నచ్చింది అని సాయి అభ్యంకార్ తెలిపాడు. అంతేకాకుండా, 'రాకా' మ్యూజిక్‌ను కేవలం ఇండియన్ స్థాయిలో కాకుండా, అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా తీర్చిదిద్దాలని టీమ్ నిర్ణయించుకుందని కూడా ఆయన స్పష్టం చేశాడు. "ఇంటర్నేషనల్ లెవెల్ సౌండ్ ఇవ్వాలనే లక్ష్యంతోనే మేము పనిచేస్తున్నాం. ప్రతి ట్రాక్‌లోనూ ఒక కొత్త ఫీల్ ఉండేలా చూసుకుంటున్నాం," అని చెప్పాడు. ఈ వ్యాఖ్యలతో 'రాకా'పై ఉన్న అంచనాలు మరింత పెరిగాయి. ఇప్పటికే అల్లు అర్జున్ స్టైలిష్ ప్రెజెన్స్, అట్లీ మాస్ టేకింగ్ కలయిక ఎలా ఉండబోతుందో అన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఇప్పుడు ఈ సినిమాకు అంతర్జాతీయ స్థాయి మ్యూజిక్ జోడించబోతున్నారని తెలిసిన తర్వాత, ప్రేక్షకులు మరింత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొత్తానికి, 'రాకా' కేవలం ఓ సాధారణ కమర్షియల్ సినిమా కాకుండా, టెక్నికల్‌గా మరియు మ్యూజికల్‌గా కొత్త ప్రమాణాలు సెట్ చేసే చిత్రంగా నిలవబోతుందనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇక ఈ భారీ ప్రాజెక్ట్ నుంచి వచ్చే తదుపరి అప్డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# కెరీర్‌లోనే సమ్‌థింగ్ స్పెషల్



'ఈ సినిమాలో ఆద్యంతం సాగే కీలకమైన పాత్రను చేశాను. నేపథ్య సంగీతం కూడా ఇందులో సహజంగా ఉంటుంది. పాత్రలను బీజీఎం ఎక్కడా డామినేట్ చేయకుండా, సెటిల్డ్‌గా కంపోజ్ చేశాను. అటు నటుడిగా, ఇటు సంగీత దర్శకుడిగా 'గేదెల రాజు' నా కెరీర్‌లోనే సమ్‌థింగ్ స్పెషల్' అని నటుడు, సంగీత దర్శకుడు రఘు కుంచె అన్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన రూరల్ యాక్షన్ డ్రామా 'గేదెలరాజు'. 'కాకినాడ తాలూకా' అనేది ఉపశీర్షిక. చైతన్య మోటూరి దర్శకుడు. వాణి రవికుమార్ మోటూరి నిర్మాత. ఈ నెల 24న సినిమా విడుదల కానున్నది. సోమవారం రఘు కుంచె విలేకరులతో ముచ్చటించారు. 'ఇందులో నా పాత్ర భయపెట్టేలా ఉండాలి. అందుకే 12కేజీల బరువు పెరిగాను. ఇంటర్వెల్ ఫైట్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ. ఆ ఫైట్‌లో డూప్ కత్తులు దొరక్క నిజమైన కత్తుల వాడారు. నేను పోషించిన 'గేదెలరాజు' పాత్రను దర్శకుడు చాలా క్రూయల్‌గా డిజైన్ చేశాడు. ఆ పాత్రను తెరపై చూస్తుంటే నాకే వాడ్ని చంపేయాలనిపించింది. రేపు ఆడియన్స్‌కి అలాగే అనిపిస్తుంది' అని చెప్పారు కుంచె రఘు. తెలంగాణ, ఏపీ కలిపి 200 స్క్రీన్స్, ఓవర్సీస్ 60 లొకేషన్స్‌లో సినిమా రిలీజ్ అవుతున్నదని ఆయన తెలిపారు.




# వ్యసనం.. ఓ మానసిక రోగం

ఏ వ్యసనమైనా విలాసం కాదనీ, అది ఓ మానసిక రోగమని అంటున్నది బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్. షూటింగ్‌లతో ఎప్పుడూ బిజీగా ఉండే జాన్వీ.. సామాజిక అంశాలపైనా బాధ్యతతో వ్యవహరిస్తుంటుంది. మద్యపానం, దాని వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తుంటుంది. ఇటీవల ఓ స్వచ్ఛంద సంస్థతో కలిసి.. మద్యపానంపై ఓ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నది. ఈ సందర్భంగా మద్యపానం, దాని వల్ల కలిగే ఇబ్బందుల గురించి కీలక వ్యాఖ్యలు చేసింది. "మద్యానికి బానిసలైన వ్యక్తులను, వారి వ్యక్తిత్వాన్ని ఎవరూ తక్కువ చేయొద్దు. నిజానికి మద్యపానంతో పాటు ఏ వ్యసనమైనా.. చెడు అలవాటు కాదు. ఒక మానసిక సమస్య మాత్రమే. ఒత్తిడి, బాధలు, వ్యక్తిగత సమస్యల వల్లే చాలామంది వాటికి అలవాటు పడతారు. అలాంటివారిని నేరస్తుల్లా కాకుండా.. రోగుల్లా చూడాలి. వారిని విమర్శించడం, దూరంగా ఉంచడం వంటివి చేయొద్దు. వారికి ప్రేమను పంచాలి. తోటివారి నుంచి సానుభూతి, మద్దతు లభిస్తేనే అలాంటి వారు త్వరగా మారతారు" అంటూ చెప్పుకొచ్చింది జాన్వీ. మద్యపానం తన జీవితంపైనా ప్రభావం చూపిందని వెల్లడించింది. "నేను కూడా అప్పుడప్పుడూ మద్యం తీసుకునేదాణ్ని. కానీ, కొన్నిరోజులకు నాకు తెలియకుండానే దానికి బానిసగా మారిపోయా! వ్యసనం అంటే మనతో ఎవరో అపరిచిత వ్యక్తి ఉనట్టే అనిపిస్తుంది. మన ప్రవర్తన పూర్తిగా మారిపోతుంది.

## 'డెకాయిట్' నుంచి శ్రుతి హాసన్

# తప్పుకుందా? తప్పించారా?



అడివి శేష్ హీరోగా లేటెస్ట్ సినిమా 'డెకాయిట్'. షానీల్ డియో తెరకెక్కించిన ఈ లవ్ అండ్ యాక్షన్ థ్రిల్లర్ మూవీలో మృణాళ్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. ఏప్రిల్ 10న విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద ఇప్పటికే రూ.50 కోట్ల మేర కలెక్షన్లు రాబట్టింది. కాగా ఈ సినిమాలో అడివి శేష్ నటనతో పాటు మృణాళ్ యాక్టింగ్ కు విమర్శకుల ప్రశంసలు దక్కుతున్నాయి. శేష్‌కు పోటీగా మృణాళ్ నటించిందని, కొన్ని సీన్లలో హీరోనే ఆమె డామినేట్ చేసిందని రివ్యూలు వచ్చాయి. మొత్తానికి డెకాయిట్ సినిమాతో మృణాళ్ ఠాకూర్ కు తెలుగులో మరో మంచి సాలిడ్ హిట్ లభించింది. అయితే ఈ సినిమాకు మొదట హీరోయిన్ గా మృణాళ్ ఠాకూర్ కాదన్న సంగతి తెలిసిందే. ఆమె కంటే ముందు శ్రుతి హాసన్ ను కథానాయికగా తీసుకున్నారు.
ఆమెపై చాలా సన్నివేశాలు కూడా చిత్రీకరించారు. చివరకు ఒక గ్లింప్స్ లోనూ శ్రుతి సీన్లను చూపించారు. కానీ ఏమైంతో తెలియదు కానీ అనూహ్యంగా ఈ ప్రాజెక్టులోకి మృణాళ్ ఠాకూర్ చేరింది. దీంతో ఈ సినిమా నుంచి హీరోయిన్ శ్రుతి హాసన్ ని తప్పించారా? లేదా ఆమెనే తప్పకుందా? అనే దానిపై చాలా కాలంగా సోషల్ మీడియాలో చర్చ సాగుతోంది. తాజాగా ఈ వార్తలపై నిర్మాత సుప్రియ యార్లగడ్డ స్పందించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన సుప్రియ శ్రుతి హాసన్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది.
శ్రుతి హాసన్ కంటే ముందే రెండేళ్ల క్రితం మృణాల్ ఠాకూర్ ను ఈ చిత్రం కోసం ఎంపిక చేసుకున్నాం. అయితే మృణాల్ కి కాల్షీట్ల సమస్య తలెత్తింది. ఆ తర్వాత శ్రుతి హాసన్ మా ప్రాజెక్టులోకి చేరింది. అయినా సినిమా ఆలస్యమైంది. చివరికి మృణాల్ మా టీమ్ తో చేరింది. ఆమె డెకాయిట్ టీమ్ తో చేరడం డెస్టినీ అని అందరూ నవ్వుకున్నాం' అని చెప్పుకొచ్చింది సుప్రియ. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**